
# జిలుగులు

హవీస్



"అబ్బ"

పూమాల కడుతూ — మేనత్తతో కబుర్లాడుతూన్న సావిత్రి ఉలిక్కిపడి తలెత్తి చూసింది. పార్థసారధి ఎడంచేతి బొటనవేలు నోట్లో పెట్టుకు చీకుతున్నాడు.

సావిత్రి పకపకనవ్వి 'సూది గుచ్చుకున్నదా బావా?' అన్నది.

పార్థసారధికి ఉక్రోషం వొచ్చింది. తమాయించుకుని, క్రిందపడేసిన లాల్చీని సూదిని దారాన్ని అందుకున్నాడు. తిరిగి చిరుగు కుట్టుకోవడంలో నిమగ్నమయ్యాడు.

సావిత్రికి అతన్ని చూస్తే జాలేసింది.

పార్థసారధి బి. ఏ. పాసైనాడు అది పాసవడానికి అతను ఎన్నితిప్పలు పడవలసి వొచ్చిందో సావిత్రికి తెలుసు. స్వశక్తి మీద తప్ప చదువుకోనని భీష్మించుకుని, నానా అగచాట్లుపడి ఆడిగ్రీ కాస్తా సంపాదించుకున్నాడతను. ఆదర్శాలు ఆశయాలు అనేవాటికి కూడా ఒక హద్దు వుండాలం దన్నది సావిత్రి మతం. బిచ్చమెత్తడం తప్పే! ధర్మం ఆశించడం తప్పే! కాని, యితరులు, కేవలం తమ ఆనందంకోసం,

పూర్తి అనురాగంతో యివ్వజూపిన సహాయాన్ని తిప్పికొట్టడం మర్యాద అనిపించుకుంటుందా?

ఆ తెలివితక్కువ తనమే ('పొగరుమోతు తనమే') లేకపోతే, పార్థసారధి ఈనాడు లాల్చీ చిరుగులు కుట్టుకుంటూ వుండవలసిన అగత్యంలేదు. అనుక్షణం అప్పులవాళ్ళని తల్చుకుంటూ ఆదిరిపోతుండవలసిన అవసరంలేదు.

అతని అంతఃకరణ తెలిసిన తల్లి వర్ధనమ్మ మాత్రం అతన్ని తప్పుపట్టదు. ఆత్మగౌరవంలేకుండా బతకడంకన్నా చచ్చిపోవడం మేలు.

కుట్టు పూర్తిచేసి ఒకసారి లాల్చీని పరీక్షించాడు సారధి. అతనికి నవ్వొచ్చింది. పి. యు. సి. పరీక్ష పాసైన రోజున అతనితల్లి కుట్టియిచ్చింది ఆ లాల్చీని. అంటే, దానిసర్వీసు ఆరేళ్ళు. ఆ లాల్చీ అతను తొడుక్కున్నప్పుడు చూసిన మిత్రుడు రాజగోపాలం అన్నాడు: 'ఆర్నెల్లలో చిరిగిపోతుంది. మీ అమ్మ కూడా యింత తెలివితక్కువపని చేసిందేమిటోయ్?' అని

ఆరేళ్ళు గడిచాయి మరి!...

కొడుకు లాల్చీ తొడుక్కోవడం చూసి వర్ధనమ్మ అన్నది: 'తొందరగావొచ్చెయ్యి మళ్ళీ సోమసుందరం గారు వొస్తాడేమో!...పైగా సావిత్రికూడా యివాళ యిక్కడ భోంచేస్తుంది' అని.

'రేషన్ తెచ్చుకుందా?' అన్నాడు సారధి నవ్వుతూ.

'మర్చిపోయాను బావా! డబ్బులిస్తాన్లే' అన్నది సావిత్రి కటువుగానే.

'మాహోటల్లో భోజనం ఖరీదెక్కువ సావిత్రీ! మాతిండి తింటే అజీర్ణంరాదు. దాని ఖరీదు నువ్విచ్చుకోగలవా?' అన్నాడు సారధి.

'చాల్లే వెళ్ళిరా' మందలించింది వర్ధనమ్మ.

సారధి మారు మాట్లాడకుండా చెప్పులు తొడుక్కున్నాడు సావిత్రి ముఖం విచిన్నం కావడం అతను గమనించక పోలేదు 'క్షమించు సావిత్రీ! మనరోడ్డు వేరు' అనుకుంటూ వీధిలోకి వొచ్చాడు.

రోడ్డుమీద నడుస్తుంటే క్రిందటి రోజు జరిగిందంతా గుర్తొచ్చింది పార్థసారధికి. సోమసుందరరావు తెల్లారకుండానే వొచ్చేసరికి గుండె గుబేలుమంది అతనికి. బియ్యే ఆఖరేడు చదువుతున్నప్పుడు ఆయనదగ్గర ఆరువందలు అప్పు తీశాడతను. ఆ అప్పు, వడ్డీలలో మూడొంతులు తీర్చడానికి రెండేళ్ళు పట్టిందతనికి. మిగతా రెండొందల్లో కనీసం వంద రూపాయిలైనా అర్జంట్‌గా కావాలని వొచ్చాడాయన.

వంద రూపాయలు! తన వెలజీతంలో సగానికికన్నా ఎక్కువ!

'మరోలా అనుకోకండి సారధిగారూ! ఆ డబ్బు మా తమ్ముడిది. వాడికేదో అర్జంట్ అవసరం వచ్చిందిట. పోనీ నేను సర్దుదామంటే డబ్బు పెగిలింది కాదు. మీరీ వందయిస్తే నాపరువు దక్కుతుంది.' అన్నాడాయన.

సారధికి అప్పుడు ఏం చెప్పాలో పాలుపోలేదు. నెలాఖరురోజులు.

యిప్పుడు వందరూపాయలు ఎక్కడ పుడతాయి? ఆఫీసులోకూడా అంత అడ్వాన్స్ యివ్వరు.

'చెప్పండి' అన్నాడు సోమసుందరరావు కించిత్ అసహనంగా.

'రేపటిదాకా ఆగగలరా?' అన్నాడు పార్థసారధి చటుక్కున.

'సోమసుందరరావు నవ్వాడు. ఆ నవ్వులోని వెటకారం అతని గుండెలకి సూటిగా గుచ్చుకున్నది. 'రేపు తప్పకుండా యిస్తాను.' అన్నాడు సారధి బాధని అణుచుకుంటూ.

'సరే! రేపు యివ్వకపోతే...' వాక్యం పూర్తి చెయ్యకుండానే వెళ్ళిపోయాడు సోమసుందరరావు...

అయన్ని తల్చుకుంటే కోపంరాలేదు సారధికి. ఆయన బాగా వున్నవాడేంకాదు. ఊరి చివరనున్న చిన్న పెంకుటింట్లో పిల్లలతో బతుకుతున్నాడాయన. పేదవాళ్ళంటే ప్రాణం పెడతాడాయన. ఈమధ్య తనయింటికి దగ్గర కొరిల్లో ఏదో గొడవాస్తే, కూలీల తరపు సాక్షి పోలీసుకేసులో చిక్కిపడ్డాడు. దాంతో ఆయన బయటపడేసరికి ...

సారధి గబగబా అడుగులు వేయసాగాడు. తనికి తన అవసరం తీర్చగల వ్యక్తి చటుక్కున గుర్తొచ్చాడు. ఆయన పేరు రాజారావు. 'శ్రామికజనరంజని' వారపత్రికకి ఆయన సంపాదకుడు, ప్రచురణకర్త, అన్నీను. మనిషి చాలా నెమ్మదైనవాడు. కష్టపడి పత్రికను వృద్ధిలోకి తెచ్చాడు. కాని ఏం లాభం? కాకా పట్టడం, అధికారులని మంచి చేసుకోవడం తెలిసినవాడుకాదు. విజాల్ని నిర్మొగమాటంగా రాసేసే రకం.

ఆయనకి సారధి అంటే వాత్సల్యము. తల్చుకుంటే ఆయనా అవసరం తీర్చలేకపోడు. ఆయన తల్చుకుంటాడనే విశ్వసించిన సారధి మరింత వేగంగా అడుగులు వేశాడు. మెయిన్‌రోడ్డు దాటిన తర్వాత పక్కసందులో వున్నది రాజారావు యిల్లు. మేడమీది వాటా ఆయనది. సారధి తలుపు తట్టేసరికి రాజారావ్ వొచ్చి తలుపుతీసి, అతన్నిచూసి 'హోహోహో! బహుకాల దర్శనం రండి రండి' అన్నాడు సాదరంగా.

అప్పటివరకూ ఆ ముందు గదిలో కూచునివున్న పద్దెనిమిది, యిరవయ్యేళ్ళ యువతి, సారధిని చూడంగానే లేచి లోపలికి వెళ్ళిపోయింది. రాజారావు చూపిన కుర్చీలో కూచుంటూ 'చుట్టాలొచ్చారా?' అనడిగాడు సారధి.

'మా వొదిన, వాళ్ళమ్మాయి వొచ్చారు' అని జవాబిచ్చి 'మంచినీళ్ళు కావాలా?' అవడిగాడు రాజారావు. అక్కర్లేదన్నట్టు తలవూపాడు సారధి.

'ఏమిటి విశేషాలు? ఎలావుంది ఉద్యోగం?' కుశలప్రశ్న లేశాడు రాజారావు.

'మీకు తెలియని దేవుంది?'

'నిజమే! ... మన బతుకులు మారే రోజులు వొస్తాయా అని నిరాశ కలుగుతూ వుంటుంది సారధి రూ! బతుకంతా పోరాటంతోనే గడిచిపోయేలా వుంది.'

చిన్నగా నవ్వాడు సారధి.

'అన్నట్లు, డాక్టర్ మూర్తిగారు మీకు బంధువుగదూ?' అడగాడు రాజారావు.

సారధి నవ్వుతూ 'ఏమిటి విశేషం?' అన్నాడు.

అతనికి నవ్వు రావడానికి కారణం లేకపోలేదు. డాక్టర్ మూర్తి వైద్యుడుగానే కాక, రాజకీయ నాయకుడుగాకూడా

[illegible] తిరిగేసూ రాజారావు రెండుమూడు వారాల క్రిందట తన పత్రికలో పెద్ద వ్యాసం రాశాడు. ఆ వ్యాసంలో అబద్ధాలేమీ లేవు. రాజకీయాల్లో తిరిగేవాడు డబ్బు తినక పోవడం అరుదే అయినా, అంతకుమించిన వెధవగుణాలు వుంటే. జనం అసహ్యించు కుంటారు. డాక్టర్ మూర్తి అవకాశవాది అన్నది ఊళ్లో చాలామంది చెప్పుకునేమాట.

ఆయన తన బంధువని తెలిసి రాజారావు బాధపడుతున్నాడేమో ననుకున్నాడు పార్థసారధి.

రాజారావు అతని ఆలోచనల్ని గమనించకుండా 'మీకు ఆయనదగ్గర బాగా చనువుందా ?' అని అడిగాడు.

'విరోధంలేదు' జవాబిచ్చాడు సారధి.

'ఆయన రెండోకొడుకు మీకు తెలుసా? ఎలాంటివాడు ?

సారథి ఒక్కక్షణం నెమరేసుకుని 'చాలా మంచివాడు. ఏం? ఏదైనా పెళ్లి సంబంధమా ?' అన్నాడు.

'ఔనండి! మా అన్నయ్య కూతురికి మాట్లాడదామని'

'నిజమా?' అన్నాడు పార్థసారధి తెల్లబోయి.

'ఏం ?'

సారథి తడబడి 'అబ్బే! ... అతని అన్న కింకా పెళ్లికాలేదు' అన్నాడు.

'ఆ తరువాత చేస్తాం? ముందు సెటిల్ చేసుకుంటే సరి' అన్నాడు రాజారావు.

సారధికి ఏమనాలో తోచ లేదు.

'కట్నం కానుకలేం అడుగుతారో ? మా అన్నయ్య యిరవై వేలదాకా యివ్వగలడనుకోండి.' అన్నారు రాజారావు.

'ఇరవై వేలు!' సారథికి చెమట పట్టినంత పనైంది. ఒక్కక్షణానికి తెప్పరిల్లి 'ఆయనకి కట్నం ఆశలేదనుకుంటానండి. పోదా, అంతస్తు చూస్తాడేమో ?' అన్నాడు.

'అయితే ఫర్వాలేదు. మా అన్నయ్యని ఆయన ఎరిగేవుంటాడు... మీకు తీరికైనప్పుడు చెప్పండి, మంచిరోజు చూసి వెళ్దాం.'

'అలాగే.'

'ఒక్కక్షణం' అంటూ రాజారావు లోపలికి వెళ్లి వెంటనే తిరిగొచ్చాడు. అతని వెనక యిందాకటి అమ్మాయి కాఫీకప్పుల ట్రేతో వొచ్చింది. ఆమెవంక చూశాడు సారధి. మనిషి కుందనపు బొమ్మలా వుంది. సాదానేత చీర ధరించింది. కుడిచేతికి నాలుగు సాదా గాజులు ఎడంచేతికి చిన్న గడియారం వున్నాయి. పిల్లసౌందర్య[illegible]

'మా అన్నయ్యగారమ్మాయి పి. అరుణ. ఫైనల్ బి. యస్. సి. చదువు అయింది. ఈయన పార్థసారధిగారని నాకు మంచి స్నేహితులు' పరిచయం చేశాడు రాజారావు.

ఆ అమ్మాయి నమస్కరించింది. ప్రతి నమస్కారం చేశాడు సారధి.

కాఫీకప్పులు చెరొకటి యిచ్చి లోపలికి వెళ్లిపోయిందా అమ్మాయి.

'ఊఁ! ఇంతకీ మీరొచ్చిన పని చెప్పారు కాదు?' అన్నాడు రాజారావు కాఫీలు తాగడం ముగిశాక.

తనువొచ్చిన పని చెప్పడానికి తటపటాయింపులోపడ్డాడు సారధి. చివరికెలాగో గొంతు పెగుల్చుకుని 'నాకో వంద రూపాయిలు కావాలి. సర్దగలరా?'అన్నాడు.

రాజారావు చటుక్కున అతని ముఖంలోకి చూసి తలదించుకున్నాడు. స్నేహంలో డబ్బు అడగడం ఎంత బాధాకరమో ఆ క్షణాన చెళ్లున కొట్టినట్లు తెలియవచ్చింది సారధికి. ఆయన దగ్గర డబ్బు లేకపోవొచ్చు. లేక స్నేహం ఆసరాగా డబ్బు అడిగినందుకు 'బేవార్సుగాడు' అనుకోవచ్చు. కానీ...

'అంత డబ్బు...యిరకాటంలో పెట్టేశారు సారధిగారూ' అన్నాడు రాజారావు క్షమాపణ చెప్పుకుంటున్నట్లు.


'పోన్లెండి' అన్నాడు సారధి హతాశుడై.

'నోనో! ఏనాడూ అడగనివారు అడిగారు...పోనీ, ఓ పాతికరూపాయలంటే సర్దుతాను. తీసుకోగలరా?' అన్నాడు రాజారావు.

'వద్దులెండి' అనబోయిన సారథి 'మీ యిష్టం' అన్నాడు.

రాజారావు లోపలికెళ్లి డబ్బుతెచ్చి నిలబడే ఆ డబ్బు సారధికి అందించాడు. వందరూపాయలు యివ్వలేకపోయినందుకు క్షమాపణ చెప్పుకున్నాడు. అంతొందరేమీ లేదని, జీతంవొచ్చాకనే యివ్వవచ్చునని నొక్కి చెప్పాడు.


ఆయన దగ్గర సెలవు తీసుకుని వీధిలోకి వొచ్చాడు పార్థసారథి. అవసరంలో నాలుగోవంతు తీరింది. మిగతా దానికోసం మరోచోట ముస్తైత్తాలి. సందుమలుపు



[illegible]
మొదలు బహుమతిగా పుస్తకంగా
'ప్రాణం' ఆంధ్ర పత్రిక వార
పత్రిక మిత్రులు — 1' అని
ప్రకటించారు తున్నాము— సం!

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

వాయిదాల చెల్లింపుపై ట్రాన్‌సిస్టరు



వెల రూ. 165/-
(గ్యారంటీతో)
నెలకు రూ. 5/-
వంతున చెల్లించి,
టెర్మాండ తల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్ పొందండి. ప్రతి గ్రామానికి పట్టణమునకు పంపగలము. వివరములకు నేడే వ్రాయండి

SHEBA SALES (23)
Roop Nagar, Delhi-7.

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనిరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది.
రూ. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

M. CHANDRAS (E)
Box No. 1271. Delhi-6.

# జెలగలు

తిరుగుతూండగా స్కూటర్‌మీద రయ్‌న వస్తున్న బాల్యమిత్రుడు నారాయణ కని పించాడు సారధికి. సారధిని చూడంగానే స్కూటర్ ఆపి 'హలో కామ్రేడ్! ఎక్కడ నుంచి రావటం?' అన్నాడు.

సారధి చెప్పాడు.

'ఆయనొక్కడే వున్నాడా? యింకెవ రన్నా వున్నారా?' ఆత్రంగా అడిగాడు నారాయణ.

'ఒక్కడేవున్నాడు. ఏమిటి కథ?' అన్నాడు సారథి.

'ఇవాళ చతుర్ముఖ పారాయణం వుందోయ్! పదిపైసల ఆట. నువ్వొస్తావా?'

'జూదమా?'

'నీలాంటి చవటలు అలాగే అంటా రమకో!...అయినా వారానికొక్కసారి వొచ్చే ఆదివారం. ఏదో కాలక్షేపం వుండొద్దూ?' అన్నాడు నారాయణ.

'సరె! వెళ్లు' అన్నాడు ముందుకు నడుస్తూ సారధి.

'బతికున్నందుకు ఎంజాయ్ చెయ్యాలోయ్' అంటూ దూసుకుపోయాడు నారాయణ. సారధికి నవ్వొచ్చింది. నారాయణ అతను స్కూల్‌ఫైనల్‌వరకు కలిసి చదువుకున్నారు. నారాయణది చాలా పేద కుటుంబం. దానికి తోడు నారాయణకి చదువులో అన్నీ వెనుక మార్కులే. స్కూల్‌ఫైనల్ తప్పాక, అతను సెంటర్లో పేవ్‌మెంట్‌మీద బనీన్లూ, తువ్వాళ్లు అమ్మడం ప్రారంభించాడు. ఇప్పుడు...

నాలుగురోడ్ల కూడలిలోకి వొచ్చాక వొక్కక్షణం నిలబడ్డాడు పార్థసారధి. స్కూటర్లూ, చిన్నకార్లూ వొకదాని వెనుక మరొకటి బాణవేగంతో దూసుకు పోతున్నాయి. సెంటర్లో వొక పెడగా వున్న సినిమాహాలు ముందు హనుమంతుడి తోకలా పెరిగిపోయిన క్యూలున్నాయి. 'దేశంలో పేదరికాన్ని అపహసిస్తున్నట్లున్నాయి ఈ క్యూలు.' అనుకున్నాడు సారధి. నిజం అది కాదేమోనని అతనికి అంత రాంతరాలలో అనిపించింది. హాలుముందు పెట్టివున్న నిలువెత్తు బొమ్మల్లో అగ్ర శ్రేణి నాయికా నాయకుల విపరీత శృంగార భంగిమలు కొట్టొచ్చినట్టు కని పిస్తున్నాయి.

పార్థసారధికి హఠాత్తుగా సుబ్బారావు గుర్తొచ్చాడు. సుబ్బారావు కిలాంటి సినిమాలంటే పరమద్వేషం. అలాంటి నటీనటులన్నా, ఆ మాటకొస్తే అవినీతి కరమైన పనులుచేసే మనుష్యులంటే కూడా ద్వేషమే.

సుబ్బారావు జనరల్ ట్రేడింగ్ కంపెనీలో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. రచయితగా అతనికి మంచిపేరున్నది. అతను రాసిన పాటలు కార్మిక సంఘాలకి వేద సదృశాలుగా వుంటున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని మనుషులు అతన్ని చాలా అభిమానిస్తారు. మనిషి నిరాడంబరుడు. స్నేహశీలి. కవిత్వంలో తప్ప విడిగా అతను ధర్మోపన్యాలసారిన్యకపోవటం అతని లోని నైర్మల్యానికి చిహ్నం అనుకుంటాడు పార్థసారధి.

అతన్నడిగితే తన అవసరం గడవదు? పార్థసారధి గబగబా అడుగులు వేశాడు. రెండు మెయిన్‌రోడ్లుదాటి, ఒకానొక సినిమాహాలు పక్కనవున్న సందు లోకి తిరిగాడు. ఆ సందు చివరవున్న పెంకుటింట్లో సుబ్బారావు కాపరం వుంటున్నాడు. సారధి ఆయింటి తలుపు తట్టాడు.

సుబ్బారావు భార్య తలుపుతీసి, సారధిని చూసి 'ఆయన యింట్లో లేరండి' అన్నది.

సారధి హతాశుడై 'ఎక్కడికి వెళ్లా రండీ?' అనడిగాడు.

'సాయంత్రం కవిసమ్మేళనం వుందిట. హైదరాబాద్ నుంచి సత్యంగారొచ్చా రంటే పొద్దుటే వెళ్లారు. 'బహుశా... హోటల్లో వుండొచ్చు' అన్నదామె.

సారధి నీరసంగా వెనుదిరిగాడు. అక్కడ తనికి ఎదురైంది నిరాశ అయినా, ఆ సంఘటనలో అతనికి సంతోషం కలిగించిన భాగం కూడా లేకపోలేదు సత్యంగారంటే ఆధునిక కవికులగురువు. ఆయన్నిచూసే అదృష్టం కలుగుతున్నది.

సెంటర్ దాటుతూండగా, అతనికి దూరాన చిన్ననాటి మిత్రుడు శేషగిరి కనిపించాడు. శేషగిరి హైస్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాడు. పెద్ద సంసారం

అతనిది. హెచ్చు కొద్దిపాటి జీతంతో అతను జీవనం ఎలా సాగిస్తున్నాడో సారధికి మిస్టరీగానే వుంటున్నది. ఒకర్ని యాచించడం, ఒకరి దయాధర్మాలు ఆశించడం తెలియనివాడతను. అతను సారధిని చూడగానే చిరునవ్వుతో పలకరించాడు. 'ఏమిటి దేశాటనం చేస్తున్నావు?' అనడిగాడు.

సారధి నవ్వుతూనే తన అవసరం చెప్పాడు.

'ఈమాత్రం దానికి కాళ్ళరిగేట్లు తిరగాల్రిటా? మీ మామయ్యని అడగకపోయావా?' అన్నాడు శేషగిరి.

'ఛఛ' అన్నాడు సారధి.

'అదేం? ఆయనతో విరోధం వచ్చిందా?'

'ఆయనగారి పాపిష్టి డబ్బునాకెందుకు ఐడర్?'

శేషగిరి ఆశ్చర్యంగా చూసి 'నువ్వేం ధర్మం అడగడం లేదుగా! అసలే బంధుత్వంలో అప్పు అడగడం బావుండదు మరి...వొక్క నాలుగురోజులు ఆగితే నేను సర్దుతాను. ట్యూషన్ పిల్లల జీతాలొస్తాయి' అన్నాడు.

'ఈపూట యివ్వకపోతే పరువుపోదక్కడోయ్! సోమసుందరరావుగారని ... నీకు తెలుసేమో! ఆయన కివ్వాలి. నాలుగేళ్ళనాటి అప్పు' అన్నాడు సారధి బాధగా నిన్న జరిగిందంతా చెప్పి.

'సోమసుందరరావుగారంటే ఆ ఎలిమెంటరీ స్కూలు టీచరేనా?'

'ఊఁ'

'బావుంది' అన్నాడు శేషగిరి నవ్వుతూ.

'ఏం?'


'ఆయనకి తొందరేమిటోయ్? ఆయన లక్షాధికారి అని నేనూ అనుకుంటాను, డబ్బులేక చచ్చిపోతున్నాడంటే నమ్మను. అవున్లే! గజలక్ష్మి ఫ్యాక్టరీలో షేర్లు కొనబోతున్నాడుగా. అందుకు డబ్బు కావద్దూ?' అన్నాడు శేషగిరి నిరసనగా.

గజలక్ష్మి ఫ్యాక్టరీ అంటే; సారధి మేనమామ విశ్వనాథంగారిది!

'సరే! నీ తిప్పలేదో నువ్వు పడు. అవసరం వుంటే నాలుగురోజుల తర్వాత రా! డబ్బు సర్దుతాను' అని వెళ్ళిపోయాడు శేషగిరి.

సోమసుందరరావును గురించి శేషగిరి చేసిన వ్యాఖ్యాంశం సారధికి కోపము


# పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.




ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్ళలూ-ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' తీసుకుంటాను. అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన అధునిక నివారణ. 'మైక్రోఫైన్డ్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ళ 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువులను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి. అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' మామూలు బిళ్ళలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి-మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను-నొప్పి · తలనొప్పి · ఫ్లూ · ఒళ్లు నొప్పులు · జలుబు · కీళ్లనొప్పులు · గొంతునొప్పి · పంటినొప్పులకి వాడండి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహానుసరించి వేసికొనవలెను.




నెమ్మదిగా నివారించును
బిళ్లలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలా సేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ పడాల్సి వస్తుంది.




శీఘ్రముగా నివారించును
బిళ్లలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. బాధ మూలమును త్వరగా చేరుకుంటాయి. కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.



## నొప్పిని *అతిశీఘ్రంగా* తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది.

నికోలస్ Ⓡ తయారీ

A.G.49 (S) TL

# రచయితలకు మనవి

### కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాతప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

### నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పరిమిత ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

### కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

**షరా:** వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమయి ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లను పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

## జెలగలు

డబ్బుని వెనకేసుకోవడం నేరమా? లోకుల్నిమించి, లోకాన్ని కొంటున్న తన మేనమామ విశ్వనాథంవంటి వారి సంగతి యిలాంటివాళ్లకి పట్టదు కాబోలు! ఇలాంటివాళ్లే డబ్బుగల రాస్కెల్స్‌కు ఆయుధాలుగా ఉపయోగపడుతున్నారు!

సుబ్బారావు భార్యచెప్పిన హోటల్ పేరు ఒక్కసారి మననం చేసుకుని, మరోసందు మలుపు తిరిగాడు పార్థసారథి. అప్పటికి ఎండ తీక్షణలో బాగా హెచ్చింది. అతనికి నాలుక పిడచకట్టుకుపోసాగింది. ఇదాక రాజారావు, యిచ్చిన డబ్బు మినహా మరొక్క పైసాకూడా అతని జేబులో లేదు. అందులోనుంచి తీసి ఖర్చుపెట్టడానికి అతనికి మనస్సొప్పలేదు. మరో నాలుగడుగులువేస్తే ఆ హోటలే వస్తుంది. సుబ్బారావు తన అవసరం గట్టెక్కిస్తే ఏకంగా యింటికెళ్లిపోయి నాలుగు మెతుకులు కొరకవచ్చు.

సావిత్రి నిజంగానే తమ యింట్లో భోజనం చేస్తుందా?

సారథికి ఆమెని తల్చుకుంటే జాలిలాంటిది కల్గింది. విశ్వనాథంగారి గారాల కూతురామె. ఎండ కన్నెరక్కుండా పెరుగుతున్నది. కాని, ఆమెకి బావమీద మేనత్తమీద విపరీతమైన అపేక్ష. ఆ అపేక్షలో మరేదో మధుర భావంకూడా వున్నదన్న నిజం పార్థసారథికీ తెలియకపోలేదు. కాని, ఆమె ధరించే చీనిచీనాంబరాలు, అలనాటైన జీవితం, వాటివెనుక గల కఠోర సత్యాలను సారథికి స్ఫురింపజేసి అతన్నామెకు దూరంగానే వుంచుతున్నాయి.

'హద్దు సావిత్రీ! నిన్ను చేసుకోవడం నాకు ఆత్మవంచనలో సమానం. హాయిగా మరో కోటీశ్వరుడి కొడుకుని చేసుకో!' అనుకున్నాడు పార్థసారథి...

దగ్గర్లో ఎవరో పెద్దగొంతుతో తిడుతున్న తిట్లు వినరావడంతో సారథి ఆలోచనలు ఆగిపోయాయి. ఆ సందు పక్క గల్లీలో చిన్న గుంపు పోగైవుంది. ఎవరో తారస్థాయిని తిడుతున్నాడు. 'దొంగలం... యింతడబ్బు దాచుకుని నా బాకీ కేయంటావా? యిందుకేరా! మీ బతుకు కుక్కబతుకైంది' అని. అక్కడివన్నీ పూరిపాకలు. వాటిలో ఒకదాని ముందు జరుగుతున్న తతంగం అది.

ముందుకు అడుగువేయబోయిన సారథి కాలికి రాయితగిలి ప్రాణం జివ్వుమనక పోయింది.

ఈసారి ఆ అప్పుపడినవాడి గొంతు కాబోలు దీనంగా వినిపించింది. 'నా కూతురు డబ్బయ్యా అది. నాకాడ దాసుకుంది. ఈ ఒక్కసారికి కాయండయ్యా! వారం రోజులో...'

ఋణదాత గర్జించాడు: 'ఆ వారం రోజుల్లో ఆ డబ్బేదో నీ కూతురికే యిచ్చుకో! తప్పుకో! మీద పడతావేం?' అన్నాడు.

పేదవాడి అంటుకూడా సోకరాదు కాబోలు అనుకున్నాడు పార్థసారథి. ఆ ధర్మాత్ముడెవరో చూడాలనిపించిందతనికి. మరుక్షణాన అతని కోరిక తీరిపోయింది. జవాన్ని చీల్చుకుని గల్లీకి అటుదోవపట్టిన ఆ పెద్దమనిషిని లిప్తపాటు అతను చూడగలిగాడు.

సోమసుందరరావు!

ఒక్కసారిగా నీరసం ఎక్కువైపోయినట్లయింది పార్థసారథికి. గల్లీలో చేరిన గుంపు తలోకమాట అనుకుంటూ చెదిరిపోతున్నారు. విషణ్ణ వదనంతో, దిక్కుతోచక నిలబడిపోయిన ఆ ఋణగ్రస్తుడు ఆ వెనక గుడిసెదగ్గర కన్నీరొత్తుకుంటూ నిలబడ్డ ఆడకూతురులు కనిపించారు సారథికి.

అతనికి జీవితంతో తొలిసారిగా సోమసుందరరావుమీద అసహ్యం వేసింది. ఆ దిక్కుమాలిన వాళ్లమీద జాలితో అతనికంట నీరు తిరిగింది. మరుక్షణాన నవ్వొచ్చింది. వాళ్లకన్నా ఏమంత మంచి స్థితిలో వున్నాడుతాను?

నీరసాన్ని అదుపు చేసుకుని అతను... హోటల్ చేరుకున్నాడు. కౌంటర్‌దగ్గరకి వెళ్లి 'సుబ్బారావుగారు కావాలి. సప్లైదారితో చెప్పాలి' అన్నాడు.

కౌంటర్లో వున్న హోటల్ యజమాని

'ఆయన చాలా బిజీగావున్నారు; యెవ్వరితో మాట్లాడరు' అని అప్పుడే హోటల్ ముందు ఆగిన రిక్షానిచూచి 'రండి రండి' అంటూ లేచినిలబడ్డాడు.

ఎవరో సిల్కులాల్చీ, గ్లాస్కోపంచె ఆసామీ లోపలికొచ్చాడు. అతని వెనకాలే రిక్షావాడొచ్చి, చిన్న చెక్కపెట్టె అక్కడ పెట్టి డబ్బులు తీసుకువెళ్లిపోయాడు.

'కొబ్బరికాయలా?' అనడిగాడు హోటల్ యజమాని నవ్వుతూ. ఆయన కూడా నవ్వుతూ 'సార్! కవి దేముళ్లకోసం, అప్సరసలొచ్చారా?' అన్నాడు. హోటల్ యజమాని సారధివంక తిరిగి 'మాశారుగా! దర్బార్‌లో వున్నారు. ఇక మీరు వెళ్లి రండి' అన్నాడు.

దేవకన్యలు! కొ బ్బ రి కా య లు! మైగాడ్!

సారధికి నిస్పృహ ఆవరించినట్లయింది. సర్వర్ నడిగి కాసిని మంచినీళ్లు తాగి, హోటల్ బయటికి వొచ్చాడు. నాలు గడుగులు వేసేసరికి యిందాకటిగల్లీ వొచ్చింది. సోమసుందరరావు తాకిడికి గురైన అభాగ్యుణ్ని ఎవరో అనునయిస్తున్నారు: 'అయినా నేసెప్తే ఇన్నావంట్రా? ఆయనేదో నోకరచ్చుకుడన్నావు! దరమ పెబువన్నావు. ఏవైందిప్పుడు?... పాము కాటెత్తే పాణం పోతాది. కాని యియ్యి జెలగ్రలా నాయనా? రకతం పీల్చేసా యి!' అంటున్నాడు.

సారధి ఒక్కక్షణం ఆలోచించాడు. చటుక్కున ఒక నిర్ణయానికి వొచ్చి లాల్చీ జేబులోంచి పాతిక రూపాయలు తీశాడు. గబగబ వాళ్లవేపు వెళ్లి, ఆ అభాగ్యుడి చేతిలో ఆ డబ్బుపెట్టి 'ఈ డబ్బు నాకు దొరికింది. ఉంచుకో!' అంటూ వడివడిగా యింటలికి వొచ్చేశాడు.

ఆతనికాక్షణాన తన తల్లి కుట్టుమిషన్ కళ్లలో మెదిలింది. అప్పు తీరే మార్గం గోచరించింది. ఆదేక్షణాన అతనికి కవితా తోరణాలు భగ్నమయ్యాయి...



# తండ్రులూ—తనయులూ

ధర్మపథం · బులుసు వేంకటరమణయ్య

తనకు జన్మమును అనుగ్రహించిన వాడే తండ్రియని ప్రసిద్ధం. కాని ఆయన కాకుండా మరి యిద్దరూ తండ్రులుగా భావింపబడుతున్నారు. వారు జ్యేష్ఠభ్రాత యున్నూ, విద్యాగురువున్నూ, 'జ్యేష్ఠభ్రాతా పితృ సమానః' అనే సూక్తి ప్రసిద్ధంగా ఉన్నది. తండ్రి కాలగతినిపొందితే, ఆతర్వాత కుటుంబపోషణబాధ్యత వహించవలసినవాడు పెద్ద కుమారుడే! తమ్ముళ్ల విద్యాబుద్ధు లనుగురించీ అతడే బాధ్యత వహించవలసి వున్నది. అలా జరుగుతూ ఉండడం ఈ నవీనయుగంలో కూడా చాలాచోట్ల కాన వస్తూ ఉన్నది. సుమిత్రాదేవి—ఆ రాముని తోకూడా అడవికిపోతున్న తన కుమారుడైన లక్ష్మణునితో 'రామం దశరథం విద్ధి—' అంటూ జ్యేష్ఠ సోదరుడైన రాముణ్ని తండ్రియైన దశరథునిగా భావించవలెనని కోరినది.

ఇక—గురువు తండ్రి ఎలా అయే డంటారా?

మన ప్రాచీనులు వంశాలు రెండు విధా లన్నారు. పుట్టుకకు సంబంధించిన వంశం ఒకటి. రెండవది విద్యావంశం. తండ్రి, తాత, ముత్తాతలవలెనే శిష్యుడికి తండ్రివంటి గురువూ తాతవంటి పరమ గురువు—ఈవిధంగా ఉంటారు. ఈవంశం గురువు, ఆ గురువు గురువు, అతని గురువు—ఈవిధంగా ఉంటుంది. గురువు శిష్యుణ్ని కుమారునిగా భావించి, తన యింటిలోనే భోజనంపెట్టి విద్యాబుద్ధులు నేర్పుతూ ఉంటాడు. అందువల్ల ఆయన తండ్రితో సమానుడే!

మనిషికి యీ ముగ్గురూ తండ్రులే! అయితే—వీరు ముగ్గురున్నూ—వారు వారు ధర్మంగా నడుచుకొనేటప్పుడే తండ్రులుగా చెప్పబడుతారు. వారు అధర్మంగా నడుచుకుంటే మాత్రం తండ్రులమని చెప్పుకునే హక్కువారికిలేదు.

ఈ విషయాన్నే—

'జ్యేష్ఠభ్రాతా పితాచైవ
యశ్చ విద్యాం ప్రయచ్ఛతి,
త్రయస్తే పితరో జ్ఞేయాః
ధర్మ్యే పథి హి వర్తినః.'

అనే శ్లోకం తెలుపుతున్నది.

'తన సోదరులలో పెద్దవాడున్నూ, తండ్రియు, తనకు విద్యనునేర్పిన యతడును—ఈ ముగ్గురూ తండ్రులని తెలుసుకోవలెను. వారు ధర్మమార్గాన్ని అతిక్రమించకుండా నడుచుకున్నప్పుడే తండ్రులు కాగలరని తెలుసుకోవలెను' అని దీని అభిప్రాయం.

ఈ విధంగానే అన్న తన తమ్ముడినీ, తండ్రి తన కన్న కుమారుణ్ణీ, గురువు మంచి గుణాలుండే తన శిష్యుణ్ణీ పుత్రునిగా భావించవలెను. ఆ చిన్నవాని యందు మంచిగుణాలు లేని పక్షమునను, అతడు ధర్మము ననుసరించి — అంటే — తాను నడుచుకోవలసిన విధంగా నడుచుకొని పక్షమునను పుత్రునిగా అనుకోవడం కుదరదు.

ఈ సంగతినే ఈ శ్లోకం తెలియజేస్తున్నది—

'యేనైవాత్మనః పుత్రః
శిష్యశ్చాపి గుణోదితః,
పుత్రవత్తే త్రయశ్చింత్యాః
ధర్మశ్చైవాత్ర కారణమ్'